VISALAANDHRA Phone 5901 ఉదయం Regd No. H 206

విశాలాంధ్ర

700517

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా	చోట్ల ద్వారా
సంవత్సరానికి	రు 44.00	రు 51.00
6 నెలలకు	రు 22.00	రు 25.50
3 నెలలకు	రు. 11.25	రు 12.75
నెలకు	రు 3.75	రు 4.25

సంపుటి 18, సంచిక 51] విజయవాడ 20—5—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

మే 21 న హర్యానా నూతన మంత్రివర్గం పదవీ స్వీకారం

న్యూఢిల్లీ: మే 19

హర్యానా నూతన మంత్రివర్గం మే 21 బుధవారం పాతుంత్రం పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నది

రాష్ట్ర గవర్నర్ శ్రీ బి ఎన్. చక్రవర్తి వేకిక్కడ ఈ విషయాన్ని వెల్లడించారు

వేల సంఖ్యలో టీచర్ల తొలగింపు విద్యాభివృద్ధికి గొడ్డలిపెట్టు

ఆంధ్రప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుపై రాష్ట్రంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల తీవ్రాందోళన

ప్రభుత్వంయిచ్చినహామీలకిదిపూర్తివిరుద్ధమనీ ఉత్తర్వును వెంటనే ఉపసంహరించాలనీ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ మే 18

రాష్ట్రంలోని వివిధ ప్రాథమిక, సెకండరీ స్కూళ్లలోని వేలాది తాత్కాలిక ఉపాధ్యాయులను ఉద్యోగాల నుండి తొలగించాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు వారి కుటుంబాలను అకలి మంటలకు ఆహుతి చేయడమేకాక రాష్ట్రంలో విద్యారంగంపై గొడ్డలిపెట్టుగా పరిణమించుతుందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి శ్రీరామమూర్తి ఎమ్ యల్ సి, టీచర్స్‌గిల్డు అధ్యక్షులు శ్రీ కె వి అయ్యర్, కాసన మండలి సభ్యులు శ్రీ వి. పి రామచారి నేడు తమ ప్రకటనలో నిరసించారు

ఉపాధ్యాయులను ఇక రి పించి వేయబోమని గత సంవత్సరమంతా ప్రభుత్వం పదేపదే ఇచ్చిన హామీలకు ఈ ఉత్తర్వు పూర్తి విరుద్ధమనీ ఈ ఉత్తర్వును ఉపసంహరించుకోని పక్షంలో రాష్ట్రంలోని లక్ష యాభై వేలమంది టీచర్లు ఏకతాటిపై నిలబడి పోరాటం చేయడం తప్పనిసరి అని వీరు తమ ప్రకటనలో హెచ్చరించారు.

వేసంగి సెలవుల్లో కాలం చేసిన ఉపాధ్యాయులను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్టకరమనీ, ఇది విద్యాభివృద్ధికి గొడ్డలిపెట్టు కాగలదనీ ఈ పద్ధతిని విడనాడాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ (ఎ పి టి యు) కార్యదర్శి శ్రీ పి శ్రీరామమూర్తి (ఎం. ఎల్ సి) వేకాన ప్రకటన చేశారు -

వారి ప్రకటనలో ఇంకా యిలా వున్నది:

మే 13 న కేబినెట్ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వు 1081 సహకారం వేలాది ఉపాధ్యాయులు నిరుద్యోగులయ్యే ప్రమాదమున్నది. ఈ తొలగింపువల్ల ప్రభుత్వానికి డబ్బు ఆదా దాదాపు ఉన్నంతమాత్రం ఏర్పడ తొలగింపబడిన టీచర్లకు వేసంగి సెలవులకు జీతాలు చెల్లించాలని విద్యాశాఖ డైరెక్టరు తన ఉత్తర్వు 633/13 & 78వ పేర్కొనియున్నారు ఉపాధ్యాయ నిర్వర్తిత 1:30 & పెంచడంద్వారా ప్రాథమికపాఠశాలల్లో విద్యార్థులు దెబ్బతినేందుకు ప్రమాదం కలగకుండా ఉపాధ్యాయ సంఘాలన్నీ పదేపదే కార్యక్రమాన్ని రూపొందించుకుని టీచర్లను తొలగించుటకు వ్యతిరేకంగా సంతోషకర వాతావరణాన్ని తప్పకుండా హెచ్చరించుచున్నాను.

ఉపాధ్యాయులను ఇక్కడి నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్టకరమనీ, ఇది విద్యాభివృద్ధికి గొడ్డలిపెట్టు కాగలదనీ ఈ పద్ధతిని విడనాడాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ (ఎ పి టి యు) కార్యదర్శి శ్రీ పి శ్రీరామమూర్తి (ఎం. ఎల్ సి) వేకాన ప్రకటన చేశారు -

వారి ప్రకటనలో ఇంకా యిలా వున్నది:

మే 13 న కేబినెట్ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వు 1081 సహకారం వేలాది ఉపాధ్యాయులు నిరుద్యోగులయ్యే ప్రమాదమున్నది. ఈ తొలగింపువల్ల ప్రభుత్వానికి డబ్బు ఆదా దాదాపు ఉన్నంతమాత్రం ఏర్పడ తొలగింపబడిన టీచర్లకు వేసంగి సెలవులకు జీతాలు చెల్లించాలని విద్యాశాఖ డైరెక్టరు తన ఉత్తర్వు 633/13 & 78వ పేర్కొనియున్నారు ఉపాధ్యాయ నిర్వర్తిత 1:30 & పెంచడంద్వారా ప్రాథమికపాఠశాలల్లో విద్యార్థులు దెబ్బతినేందుకు ప్రమాదం కలగకుండా ఉపాధ్యాయ సంఘాలన్నీ పదేపదే కార్యక్రమాన్ని రూపొందించుకుని టీచర్లను తొలగించుటకు వ్యతిరేకంగా సంతోషకర వాతావరణాన్ని తప్పకుండా హెచ్చరించుచున్నాను.

టీచర్స్ గిల్డు విజ్ఞప్తి

హైదరాబాద్ మే 18

టీచర్స్‌గిల్డు అధ్యక్షులు శ్రీ కె వి అయ్యర్ "అనేకమంది ఉపాధ్యాయులను నిరుద్యోగులనుచేసే యీ ఉత్తర్వును విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఇంకా ఇలా అన్నారు,

"ఒక వేళ ఉపాధ్యాయులు అధికంగా వుంటే నిర్మాణ ఉచిత విధ నుండి అనుభవరహిత ఉపాధ్యాయులను తొలగించే ప్రయత్నాలు జరిగితే బాగుండును. అట్టి పద్ధతిని ప్రభుత్వం విడనాడాలి.

ఈ తొలగింపు వల్ల వార్షిక పరీక్ష పేపర్లు దిద్దుట దెబ్బతింటుంది. పని విద్యా సంవత్సరంలో పిల్లకు తిరిగి ఉద్యోగాలివ్వడం, ముఖ్యంగా సెకండరీ స్కూళ్ళలో కాస్యం జరుగుతుంది. ఏనేకమంది అసిస్టెంట్లు దుర్భర పరిస్థితి తిరిగే కార్యక్రమాన్ని ప్రభుత్వం కల్పించింది.

టీచర్లు రియూనియన్ అంటున్నప్పుడే ప్రైమరీ స్కూళ్ళపై ప్రభుత్వానికి తరగతులకు బోధన జరుగుతూనే అంటున్నారు దీని వల్ల విద్యాభివృద్ధి దెబ్బతింటుంది

కాబట్టి టీచర్లను తొలగించాలన్న ఉత్తర్వు లను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించాలని కోరుచున్నాను. లేదనో ఉపాధ్యాయ సంఘాలన్నీ పక్షపాతంగా కార్యక్రమాన్ని రూపొందించుకుని టీచర్లను తొలగించుటకు వ్యతిరేకంగా సంతోషకర వాతావరణాన్ని తప్పకుండా హెచ్చరించుచున్నాను.

టీచర్స్ గిల్డు విజ్ఞప్తి

హైదరాబాద్ మే 18

టీచర్స్‌గిల్డు అధ్యక్షులు శ్రీ కె వి అయ్యర్ "అనేకమంది ఉపాధ్యాయులను నిరుద్యోగులనుచేసే యీ ఉత్తర్వును విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఇంకా ఇలా అన్నారు,

"ఒక వేళ ఉపాధ్యాయులు అధికంగా వుంటే నిర్మాణ ఉచిత విధ నుండి అనుభవరహిత ఉపాధ్యాయులను తొలగించే ప్రయత్నాలు జరిగితే బాగుండును. అట్టి పద్ధతిని విడనాడాలి. పనిచేస్తున్నవారిని తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయం.

ఇందిరాగాంధీ సింగపూర్ రాక

సింగపూర్ మే 18

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు సింగపూర్ చేరుకున్నారు.

విమానాశ్రయంలో సింగపూర్ కమాండర్ ఆమెకు స్వాగతం చెప్పారు

"క్షేమంగా ప్రయాణం సాగించాలనీ ఆశిస్తున్నాను" "ఓ దారాలా బాగా జరిగింది" అని ఇందిరాగాంధీ అన్నారు స్థానిక భారత జాతీయులు వేలమంది ఆమెకు విమానాశ్రయంలో సాంగతవచనాలు పలికారు

భారత-సింగపూర్ జాతీయగీతాలు ఆలపించిన తర్వాత శ్రీ ఇందిరాగాంధీని తోటి మంత్రులకు పరిచయం చేశారు.

తరువాత ఆమె శ్రీ కాటరూ అధికార నివాసానికి వెళ్ళారు

దారి పొడవునా వందలాది భారతీయులు ఆమెకు స్వాగతాన్ని పలికారు.

సింహళంలోని మొత్తం 30 లక్షల జనాభాలో 1½ లక్షలు భారతీయులే

పాలం విమానాశ్రయంలో

న్యూఢిల్లీ మే 18

అస్సాం పునర్వ్యవస్థీకరణపై కేంద్ర మంత్రిమండలిలో ఉన్న అభిప్రాయభేదాల వల్ల నిర్ణయాన్ని అమలుచేసే వుందామని నేడు పాలం విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరా గాంధీ పత్రికలవారితో అన్నారు

ఏమైనప్పటికీ అభిప్రాయ భేదాలు దాలా వరకు తగ్గాయని ఆమె తెలిపారు.

అగ్నేయాసియాలో 14 రోజులపాటు సుహృద్భావ పర్యటన నిమిత్తం ఇటలీ వేళే సందర్భంలో మంత్రి మండలిలో

(మిగతా 8 వ పేజీలో)

డాక్టర్ హోచిమిన్ 78 వ జన్మదినం

వియత్నాం జాతీయోద్యమ రథ సారథికి పలుదేశాల ప్రముఖుల శుభాకాంక్షలు

హోనాయ్ మే 19

వియత్నాం ప్రజా నాయకుడు, వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ అధ్యక్షులు డాక్టర్ హోచిమిన్ 78 వ జన్మదినోత్సవం నేడే ఈ సందర్భంగా పలుదేశాల ప్రముఖులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షల సందేశాలు అందజేశారు.

అధ్యక్షుడు హో మాతృభూమి వియత్నాం విద్యాసాధికి కృతజ్ఞత తెలుపుతూ తాని విముక్తి ఉద్యమంలో ఆయన గావించిన త్యాగాలనుండి ఉత్తేజం పొందుతూ మాతృదేశాన్ని విధ్వంసిస్తూ అని వియత్నాంలో సైన్యం యీ సందర్భంలో సంపిన ఉత్తర సందేశాన్ని హనోయ్ రేడియో విన్న ప్రసారంచేసింది

వియత్నాం జాతీయ విముక్తి సంస్థలు కూడా మరో సందేశం పంపింది.

భారత ప్రముఖుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, మే 18

భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ వారు శ్రీమతి ఇందిరాగాంధీ డాక్టర్ హోచిమిన్‌కు, ఆయన 78 వ జన్మదినం సందర్భంగా శుభాకాంక్ష సందేశాలు పంపారు.

వియత్నాంలో త్వరలో శాంతి నెలకొనాలనీ ఆదేశ ప్రజలు సుఖశాంతులతో పురోగమించాలనీ ఆకాంక్షిస్తున్నాం అని వారు తమ సందేశంలో తెలియజేశారు

అమెరికా యుద్ధవైదీల విడుదల

హాంకాంగ్, మే 18

అమెరికా యుద్ధ వైదీలను తన 78 వ జన్మదినోత్సవ సందర్భంలో అధ్యక్షుడు హోచిమిన్ మానవ దృక్పథికి నేడు హనోయ్ రేడియో తేజో అర్పించింది

ఈ సందర్భంలో ఆయన జీవితంలోని సువర్ణ పుటలను వివరిస్తూ ప్రెంచి వలసను నిర్మూలించి 1945 లో స్వతంత్ర వియత్నాం (ఉత్తర) ఏర్పాటుచేసిన నాయకుని గురించి సమస్త మానవులకు తెలిసిన విషయమేనని ఆ రేడియో ప్రసారం గావించింది

"శాంతి స్నేహ సౌహార్దతలతో అమెరికా ప్రజలతోనూ ప్రపంచ ప్రజలంతా కలిసి జీవించాలనేదే ఆయన అభిమతం" అని ఆ రేడియో అన్నది

హోచిమిన్ జన్మదినోత్సవ సందర్భంలో అనేకమంది అమెరికా యుద్ధవైదీలను విడుదల చేశారు.

శ్రీ బన్సీలాల్ ఎన్నిక

హర్యానా కాంగ్రెస్ శాసన సభాపార్టీ నాయకుడుగా

న్యూఢిల్లీ మే 18

హరియానా కాంగ్రెస్ శాసనసభాపార్టీ నాయకుడుగా శ్రీ బన్సీలాల్ నేడు ఎన్నికైనారు.

నాయకుని ఎన్నికకై హరియానా కాంగ్రెస్ సభ్యులు నేడిక్కడ సమావేశమైనారు సభకు శ్రీ నిరంజన్ అధ్యక్షత వహించారు ప్రధానకార్యదర్శులు శ్రీయుతులు సాటక్ అలి ఎన్ డి. శర్మలు ఉన్నారు

శ్రీ బన్సీలాల్ రాష్ట్రపతి మూడో సభ్యుడు నాయకత్వానికి ఇతనితో పోటీపడ్డ శ్రీ చౌధరి రణ్‌బీర్‌సింగ్ (శ్రీ బన్సీలాల్ ఎన్నిక పట్ల గ్రీవంగా జరిగిందని పి టి ఐ తో అన్నారు పార్టీ శ్రేయస్సు దృష్ట్యా శ్రీ బన్సీలాల్ నాయకత్వానికి ఒప్పుకున్నవని అయన అన్నారు.

జపాన్‌లో తిరిగి స్వల్పభూకంపం

టోక్యో మే 18

ఈ రోజు ఉదయం మళ్ళీ టోక్యోలో స్వల్ప భూకంపం అంటూ గుర్తించే పెరుగు పాలు స్వల్పంగా ఊగి కంపించింది.

సుతకలహాల నివారణకు పాలన, రాజకీయ స్థాయిల్లో కృషి: ముఖ్యమంత్రుల సభలో ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ మే 19

మత కలహాలను అణచివేసేందుకు పరిపాలన రాజకీయ స్థాయిల్లో కృషి జరగాలని నేడిక్కడ జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది

హోం మంత్రి శ్రీ వై. బి చవాన్ ఏర్పాటుచేసిన రెండ్రోజుల సమావేశానికి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాష్ట్రపతి పాలన అమల్లోవున్న పశ్చిమ బెంగాల్, హర్యానా ఉత్తర ప్రదేశ్ గవర్నర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఉదయం సమావేశాన్ని ప్రారంభిస్తూ హోం మంత్రి మత కలహాల సమస్య వాటి నిరోధక మార్గాల గురించి తమ అభిప్రాయాలు తెలుపవలసిందిగా ముఖ్యమంత్రులన్నారు

గుజరాత్, జమ్మూకాశ్మీర్ అస్సాం పశ్చిమబెంగాల్ మైసూర్, కేరళ ముఖ్యమంత్రులు ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ గోపాలరెడ్డి ప్రసంగించారు.

ఇటీవల మతసంబంధ వారందరూ విశాలాన్ని, ఆందోళనను వ్యక్తంచేశారు వారి వారి రాష్ట్రాలకు సంబంధించినంతవరకు ఈ మతసంబంధ వారు సమీక్షించారు.

మత కలహాల సందర్భంగా జరుగుతున్న ఇదే కేసులను తక్షణమే విచారించి నష్టం వారి గానీ, ఏ స్థాయిలోను వారిని శిక్ష పరుస్తారని భావించారు.

వివిధ వర్గాల ప్రజలమధ్య శత్రుత్వాన్ని పెంపొందించేందుకు దోహదంచేసే అత్యంత తరగతులైన ప్రాంతం విషయంలో ఐ పి సి. లోని 153 వ సెక్షన్‌ను సవరించ చేయడం గురించికూడా చర్చలు కేంద్రీకరించాయి.

రాజ్యాంగంలో హామీ యిచ్చిన దాన్ స్వాతంత్ర్యం, అభిప్రాయ వ్యక్తీకరణను దృష్టిలో ఉంచుకొని ఆ నిబంధనను పునరాలోచించాలని ముఖ్యమంత్రులు సూచించారు. అటువంటిత్యంతకర ప్రాంత విషయంలో తర్క తీసుకునేందుకు సమస్త తత్త్వం యావత్తూ సరిపోవని కొందరు చెప్పారు

మతతత్వ పార్టీలను నిషేధించే విషయాన్ని కూడా కొంత తర్క జరిగింది అయితే మత తత్వ పార్టీ ఏదో నిర్వచించుటలో గల సమస్యలు కొందరు పేర్కొన్నారు.

వియత్నాంలో అమెరికా యుద్ధ చర్యలు విరమించాలి

శాంతి సాధనకు ప్రధాన మార్గమిదేనని సోవియట్ ప్రధాని కొసిగిన్ ఉద్ఘాటన

మాస్కో మే 19

"వియత్నాంలో బాంబుదాడులు ఇతర సైనిక చర్యలను" అమెరికా ఆపు చేయడమే వియత్నాం సమస్యపై సత్వరమైన శాంతియుత పరిష్కారానికి ప్రధానమార్గమని సోవియట్ ప్రధాని కొసిగిన్ చెప్పినట్లు సోవియట్ అధికారవార్తాసంస్థ టాస్ తెలుపుతోంది

విజయాన్ని సాధించేంతవరకు వియత్నాం ప్రజలకు సంపూర్ణ సహాయం అందచేయాలన్న సోవియట్ కృతనిశ్చయాన్ని కొసిగిన్ పునరుద్ఘాటించారు

హనోయ్‌లో ఏర్పరచిన ఇంటర్వ్యూలో కొసిగిన్ ఈ విషయాన్ని చెప్పినట్లు టాస్ పంపిన వార్తలో పేర్కొన్నది.

బొంబాయిలో 2900 విదేశీ చేతి గడియారాల పట్టివేత

బొంబాయి, మే 18

నేడు ఉత్తర బొంబాయిలోని మీరుంగా వద్ద రు. 5 లక్షలకు పైగా విలువ గల 2 900 విదేశీ చేతి గడియారాలను పోలీసులు పట్టుకున్నారు

రెండుస్టీల్ పెట్టెలలో గడియారాలను పెట్టి పోలాంపేక్ కారులో తీసుకొని వెళుతుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

నాన్‌దాస్ ప్రకటన

హాంకాంగ్, మే 18

యుద్ధ తర్కలను వియత్నాం ప్రజల అంతరంగిక విషయాలో తమ జోక్యాన్ని అమెరికా మానుకుంటే వియత్నాంలో శాంతి నెలకొంటుందని హనోయ్ అధికార వర్గాల నాన్‌దాస్ నేడు స్పష్టీకరించింది

వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ అధ్యక్షుడు హోచిమిన్ 78 వ జన్మదినోత్సవం సందర్భంగా నేడు రాసిన సంపాదకీయంలో నాన్‌దాస్ పై విషయాన్ని స్పష్టీకరించినట్లు ఉత్తర వియత్నాం వార్తా సంస్థ తెలిపింది

"సాక్షాత్తూ ఆ పార్టీలు కల్పించిన న్యాయాన్ని అన్యాయంగా తారుమారు చేసి, దూరప్రదేశాలకు దూరప్రదేశాలకు గురైన వారి మధ్యనున్న తేడాను దూరమూ పెంచివేశారు పారిస్‌లో ఉత్తర వియత్నాంలో జరుపుతున్న శాంతి సంప్రదింపులలో అమెరికా ప్రత్యేకంగా తన్నుకు అనేకసార్లు ప్రతిపాదనలు చేసినప్పటికీ ఒప్పుకోకపోవడం ఆ సంపాదకీయం విమర్శించింది

కృష్ణ ఘర్ ఉప ఎన్నిక ప్రారంభం

జమ్మూ మే 19

కృష్ణఘర్ నియోజకవర్గంలో లోక్ సభకు జరగవలసిన ఉపఎన్నిక పోలింగ్ నేడు ప్రారంభమయింది

ఈ నియోజకవర్గంలో శ్రీమతి ఇందిరా చౌధరి (కాం) శ్రీ శంకర్‌సింగ్ వగ్గా (జనసంఘం) శ్రీ వినోదానంద శాస్త్రి (ఇండి) పోటీ చేస్తున్నారు

శ్రీ హరిపాద కుక్కి మరణంవల్ల యీ ఉపఎన్నిక జరుగుతున్నది

ఈ నియోజకవర్గంలో శ్రీ కీలం పూర్, కేశాపూర్ కాలిగాంజ్ నరసింగా చాపా కృష్ణఘర్ నరసింగ్, కృష్ణఘర్ మున్సిపల్ ఏరియా అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి

1967 వ సంవత్సరపు "జ్ఞానపీఠ" బహుమతులు

న్యూఢిల్లీ, మే 19

1967 వ సంవత్సరపు జ్ఞానపీఠ వాఙ్మయ బహుమతులు ఒక కన్నడ కవికి ఒక గుజరాతీ కవికి ప్రదానం చేయడానికి నిర్ణయించబడినవి.

కన్నడ కవి దాక్టర్ కె వి పుట్టప్ప ప్రాచీన "రామాయణ దర్శనం"కు, గుజరాతీ కవి శ్రీ ఉమాశంకర జోషీ ప్రాచీన "నిషీథ"కు ఒక్కొక్కరికి అక్షరాయల రూపాయల బహుమతి ఇవ్వాలని నిర్ణయించబడింది

భారత్‌లో 13 విదేశ బ్యాంకులు

న్యూఢిల్లీ మే 19

ప్రస్తుతం భారతదేశంలో 13 విదేశ బ్యాంకులు పని చేస్తున్నవి ఈ సంవత్సరం మార్చి నాటికి వాటి పెట్టుబడి రు 407.78 కోట్లు వాటిలో రు. 152 01 కోట్లు డిమాండ్ డిపాజిట్లు రు 255 73 కోట్లు టైమ్ డిపాజిట్లు కలవిగున్నవి

కోయంబత్తూరు జౌళి కార్మిక సమ్మె ప్రతిపాదన వాయిదా

కోయంబత్తూరు మే 19

రేపటి నుండి కోయంబత్తూరు జౌళి మిల్లు పరిశ్రమలు కావలసివున్న జౌళి కార్మిక సమ్మె మే 27 వరకు వాయిదా వేయబడింది.

ఎ. ఐ టి యు సి, హెచ్, యం యస్ స్వతంత్ర ట్రేడ్ యూనియన్ సంయుక్త కార్యాచరణ కమిటీ, సమావేశంలో నేటి మధ్యాహ్నం ఈ నిర్ణయం గైకొనబడింది.

కార్మికులు రెండు రోజుల అదనపు కాలపు అమలు జరపడాన్ని తక్షణం విరమించవలసిందిగా దక్షిణ భారత మిల్ యజమానుల అసోసియేషన్ మిల్లు వారందరికీ సలహా యివ్వనట్లు రాష్ట్ర వర్కర్స్ మంత్రి శ్రీ కె కరుణానిధి పెట్టిన ప్రతిపాదన సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రకటనలో తెలియజేసింది

జౌళి పరిశ్రమ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం సకల తర్కలు తీసుకుంటున్నదని కూడా మంత్రి తెలియజేశారు

దీని కృష్ణా ముఖ్యమంత్రికి సంక్షోభ పరిష్కారానికై కొంత వ్యవధిని ఇచ్చేందుకు సమ్మె ప్రతిపాదనను వాయిదా వేయాలని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించింది

అరబ్ రాజ్యాల అభివృద్ధి నిధి

కైరో, మే 19

తమ సర్వతోముఖాభివృద్ధి సాధనకోసం అరబ్ రాజ్యాల సంయుక్త అరబ్ నిధి వద్ద కోట్ల డిపాజిట్‌గా పెట్టాలని ఒక నిధిని ఏర్పాటు చేసింది

ఈ నిధి నుండి వివిధ అరబ్ రాజ్యాలు తమ పెట్టే నిధుల అభివృద్ధి పథకాలకు సాయం అందజేస్తాయి.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 19

విజయవాడలో నేడు మధ్యాహ్నం 3½ గంటలకు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 111 డిగ్రీలు

ఖాట్మాండులో హర్తాళ్

ఖాట్మండు మే 19

నేడు అర్థరాత్రి నిరవధికంగా ఖాట్మండు గ్రామంలో నేడు హర్తాళ్ జరిగింది.

అమెరికా వారి మరో స్వింగ్ విమానపతనం

న్యూమెక్సికోలో ఒక ప్రదర్శన మధ్యలో

అలమూగోర్డో (అమెరికా), మే 18

"అతి శక్తివంతమైనదీ, అత్యంత అధునాతనమైనదీ" అని అమెరికావారు ప్రచారం చేసుకుంటున్న యస్-111 స్వింగ్‌వింగ్ విమానం మరొకటి నిన్న యిక్కడ ఒక ప్రదర్శన జరుగుతుండగా మధ్యలోనే నేల కూలిపోయింది.

అమెరికా వారు యీ విమానాలు రెండు మాసాల క్రితమే వియత్నాం రంగంలో ప్రవేశపెట్టారు, తమ యుద్ధాలకై వారు అట్టి పద్ధతిన యీ రకం విమానాలు రెండు మూడింటిని ఉత్తర వియత్నాం పైనికులు మొట్టమొదటి దెబ్బలోనే కూల్చివేశారు

పైగానేలోని అమెరికా యుద్ధ కార్యాలయం అధికారులు విలం ఉన్నతోత్తరాలకి యుద్ధం లేక, మరుసు యీ విమానాలు ఎక్కడో తాన తెలియకుండా పోయాయని ఖరారుచేశారు. తరువాత యుద్ధం పైన పడింది.

అమెరికా వారి మరో స్వింగ్ విమానపతనం

న్యూమెక్సికోలో ఒక ప్రదర్శన మధ్యలో

అలమూగోర్డో (అమెరికా), మే 18

"అతి శక్తివంతమైనదీ, అత్యంత అధునాతనమైనదీ" అని అమెరికావారు ప్రచారం చేసుకుంటున్న యస్-111 స్వింగ్‌వింగ్ విమానం మరొకటి నిన్న యిక్కడ ఒక ప్రదర్శన జరుగుతుండగా మధ్యలోనే నేల కూలిపోయింది.

అమెరికా వారు యీ విమానాలు రెండు మాసాల క్రితమే వియత్నాం రంగంలో ప్రవేశపెట్టారు, తమ యుద్ధాలకై వారు అట్టి పద్ధతిన యీ రకం విమానాలు రెండు మూడింటిని ఉత్తర వియత్నాం పైనికులు మొట్టమొదటి దెబ్బలోనే కూల్చివేశారు

పైగానేలోని అమెరికా యుద్ధ కార్యాలయం అధికారులు విలం ఉన్నతోత్తరాలకి యుద్ధం లేక, మరుసు యీ విమానాలు ఎక్కడో తాన తెలియకుండా పోయాయని ఖరారుచేశారు. తరువాత యుద్ధం పైన పడింది.

5వ ఆంధ్రప్రదేశ్ రైతు మహాసభ

మే 27. 28. 29 తేదీల్లో ఆళ్లగడ్డలో

స్వాగతసంఘం శ్రీ బిద్దం ఎల్లారెడ్డి (యం పి)

ప్రారంభకులు: శ్రీ జడ్ ఎ అహమ్మద్ (యం. పి.)

(కార్యదర్శి అఖిలభారత రైతుసంఘం)

ఉపన్యాసకులు: శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం ఎల్ ఏ)

(ఉపాధ్యక్షులు ప్రజా రైతు సంఘము)

శ్రీ వై. వి. కృష్ణారావు ఎం. ఎల్. సి.

(కార్యదర్శి, ప్రజా రైతు సంఘము)

శ్రీ కడియాల గోపాలరావు

ఇంకా సర్వోదయ నాయకులు ప్రముఖ రైతు నాయకులు పాల్గొంటారు.

29 5 68 న బహిరంగ సభ అనంతరం అమరజీవి అల్లూరి సీతారామరాజు నివాసం కడప జిల్లా ప్రదేశాన్ని సందర్శించి (నాయకులతో ప్రత్యేక గాంధేయ హాస్పిటల్ కార్యకర్తలతో కలుసుకుని) వారిచే ప్రదర్శింపబడును.

ఇట్లు

ఆహ్వాన సంఘము

కరుణ, హాస్యం సమపాళ్ళలో రంగరించి చిత్రించిన రమణీయ చిత్రం



విశాలాంధ్ర

1968, మే 20 సోమవారం

వేలాది తాత్కాలిక టీచర్లకు రిట్రెంచిమెంటు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదనే సాకుతో ప్రైమరీ, సెకండరీ స్కూళ్ళలో తాత్కాలికంగా నియమించబడిన ఉపాధ్యాయులందరినీ తొలగించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇందువలన శిక్షణ పొందినవారితో సహా అనేక వేల మంది టీచర్లకు నిరుద్యోగ ప్రమాదం ఏర్పడింది.

ఇన్ని వేల మందిని తొలగించితే ఇక స్కూళ్ళలో రైనింగ్ దిన బోధన ఏవిధంగా సాగుతుంది? ఇందుకు ప్రభుత్వం లోగడనే ఒక ఉత్తర్వు జారీచేసి సన్నద్ధంగా కూచుంది. ఉపాధ్యాయుల-విద్యార్థుల నిష్పత్తి 1:25 నుండి 1:30 కి పెంచి దాదాపు 18 వేల మంది ఉపాధ్యాయులను "మిగులు" చూపింది. వీరందరికీ ఉద్వాసన పలకాలు అందజేయడానికి పూనుకొంది. కాని ఉపాధ్యాయులు చేసిన ఆందోళన ఫలితంగా ఈ ఉత్తర్వును అమలు జరుపడానికి ప్రభుత్వం లోగడ సాహసించలేదు.

కాని తెరవెనుక తన ప్రయత్నాలను ప్రభుత్వం మానలేదు. ఇటీవల పెంచిన కరువుభత్యం క్రింద ఒక్కొక్క సమితిలో అదనంగా ఎంత మొత్తం అవుతుందో ఆ మేరకు టీచర్లను తగ్గించడానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించింది. జాబితాలు తయారు చేయించింది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఈ నిష్పత్తి పెంపుదల "కత్తి" ప్రయోగించడానికి తయారై కూచుంది.

60 సంవత్సరాలనుండి 55 సంవత్సరాలకు ఉద్యోగ విరమణ వయఃపరిమితి తగ్గించేయత్నం అపఖ్యాతిపాలై ప్రజాభిప్రాయమూ కోర్టు తీర్పులూకూడా వ్యతిరేకంగా ఉన్నవని తేలిపోవడంతో, హైకోర్టు తీర్పును త్రోసి రాజనడానికి ఒక ప్రత్యేక శాసనం చేయడం తప్ప ప్రభుత్వానికి వేరు మార్గంలేదు అందుచే "నిష్పత్తి" కత్తి ప్రయోగించడం ద్వారానే అనేక వేల మందిని ఉద్యోగాలనుండి తొలగించడానికి ప్రభుత్వం తలపడింది. ఉద్యోగంనుండి ఏ ఉపాధ్యాయుడూ రిటైరు చేయబడరని శాసన మండలిలో విద్యామంత్రి యిచ్చిన హామీకి ఇది పూర్తిగా విరుద్ధం. నిష్పత్తిని ఈ విధంగా పెంచడం విద్యాప్రమాణాలను మరింత దిగజార్చడంతప్ప వేరుకాదు. ప్రాథమిక పాఠశాలలో తరగతికొక ఉపాధ్యాయుడు లేనిదే అట్టి పాఠశాలలను కొనసాగించడం కేవలం వ్యర్థం.

విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వ దివాళా కోరు వైఖరిని తెలుసుకోవడానికి ఈ సమ్మతునక చాలు.

60 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సును తగ్గించడానికి ప్రభుత్వం ఆనాడు చెప్పిన వాదన ఏమిటి?

వృద్ధులైన వారు పైదొలగితే తప్ప యువకులకు అవకాశం రాదనీ, వయో పరిమితిని తగ్గించడం యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడానికేననీ విజయవాడలో జరిగిన ఒక టీచర్ల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మరిప్పుడు తొలగించనున్న వేల మంది తాత్కాలిక ఉపాధ్యాయుల యిందుమించు కొత్తగా ఉద్యోగాలలో చేరిన యువకులే తప్ప వృద్ధులు కారుగదా!

దీనినిబట్టి నిరుద్యోగులైన యువకులకు ఉద్యోగకల్పనకోసమే వృద్ధులను తొలగించుతున్నామని ఆనాడు చెప్పిన మాట కేవలం బూటకమని నేడు రుజువు అవుతుంది.

"ఎప్పటి కెయ్యది ప్రస్తుత మప్పటికా మాటలాడ"టం తప్పితే ప్రభుత్వానికి ఒక నిర్దిష్ట విధానం కాని, నీతిగాని లేవని దీనినిబట్టి అర్థమవుతోంది.

ఏది ఏమైనప్పటికీ ఇన్ని వేలమంది టీచర్లను నిరుద్యోగులను చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు రాష్ట్ర ఉపాధ్యాయలోకంలో తీవ్ర అశాంతిని, అల్లకల్లోలాన్ని రేకెత్తించక మానదు.

ఈ రిట్రెంచిమెంటుకు వ్యతిరేకంగా తీవ్ర పోరాటాన్ని జరుపకుండా ఉపాధ్యాయులు తలవంచి వూరుకోరు.

అందుచే ప్రభుత్వం ముందే మేల్కొని ఈ రిట్రెంచిమెంటు ఉత్తర్వులను ఉపసంహరించు కోవడం విజ్ఞత అనిపించుకుంటుంది.

ఉత్తర వియత్నాంపై గస్తీ చర్యలు విరమించరట

పారిస్‌లో అమెరికా అధికారుల మంకుపట్టు

పారిస్ మే 19

ఉత్తర వియత్నాంపై గస్తీ చర్యలను విరమించడానికి తాము సుతరామూ అంగీకరించబోమని పారిస్ చర్చలలో తమ ప్రతినిధి వర్గానికి సహాయకులుగా పనిచేస్తున్న అమెరికన్ అధికారులు నిన్న యిక్కడ చెప్పారు.

తమ ప్రభుత్వ న్యాయసమ్మతమైన కోర్కెలకు అనుకూలమైన సమాధానమివ్వడానికి నిరాకరిస్తే తదుపరి పరిణామాలకు అమెరికాదే బాధ్యత కాగలదని ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గ నాయకుడు హెచ్చరించారు.

ఉత్తర వియత్నాం అమెరికా ప్రతినిధులు మధ్య జరిగిన సంప్రదింపులకు పదహారు జరిగిన సంప్రదింపులలో పై విషయాన్ని వెల్లడించారు.

ఉత్తర వియత్నాంపై బాంబుదాడులను పూర్తి దాడులను రద్దు చేయడానికి సాధ్యమని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ అంగీకరించినప్పటికీ ఉత్తర వియత్నాంపై మీరు చేసితీరాలి అమెరికా వర్గాలవారు మొండిగా వాదిస్తున్నారు. దాడులు నిలుపుదలను హానోయ్ అవకాశంగా తీసుకోకుండా మీరు గస్తీచర్యలు అవసరత ఉన్నదని అంటున్నారు.

ఇక్కడ జరిగిన సంప్రదింపులలో పై విషయాన్ని అమెరికా వర్గాలు వెల్లడించాయి.

అమెరికా అధికారి

అమెరికా అధికార ప్రతినిధి విలియం జోర్డెన్ గత గురువారమే చెప్పారు.

నేటి చర్చలలో ప్రధానంగా పాల్గొంటున్న జోర్డెన్ వ్యక్తిగా విలేకరులతో అన్నాడు.

వ్యక్తిగా చెప్పగలని అయినను వర్తమానం చేయగా తాను చెప్పవలసింది యేమీలేదని జోర్డెన్ దాటవేశాడు.

అమెరికాకు థిమూ హెచ్చరిక

ఉత్తర వియత్నాం ప్రభుత్వం న్యాయ సమ్మతంగా చేస్తున్న రిమాండుకు అమెరికా అనుకూలమైన సమాధానం యివ్వడానికి నిరాకరించినట్లయితే తదుపరి పర్యవసానాలకు అమెరికా పూర్తి బాధ్యత వహించాలని ఉత్తర వియత్నాం ప్రతినిధి నేడు అమెరికాను హెచ్చరించాడు.

నేడిక్కడ జరిగిన సంప్రదింపుల అనంతరం అమెరికా పత్రికారి లేకపోతలో మాట్లాడుతూ పైవిధంగా అన్నాడు.

1954 జనవరి ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించినది కాంబోడియా తటస్థ విదేశాంగ విధిని అమెరికా ప్రమాదకారిగా తీసుకొని పైదండ అమెరికా ప్రయోజనాలకు ఉత్తర వియత్నాం ప్రతినిధి నేడు అమెరికాను హెచ్చరించాడు.

నేడిక్కడ జరిగిన సంప్రదింపుల అనంతరం అమెరికా పత్రికారి లేకపోతలో మాట్లాడుతూ పైవిధంగా అన్నాడు.

1954 జనవరి ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించినది కాంబోడియా తటస్థ విదేశాంగ విధిని అమెరికా ప్రమాదకారిగా తీసుకొని పైదండ అమెరికా పైదండ చేస్తోంది అని అమెరికా అధికారి చెప్పారు.

ఈ కాల్పులకు నగరం దద్దరిల్లిపోయింది. పదిరోజుల పండగ అయినందున ఎక్కువ పెద్దమొత్తంలో లేవాయి. వియత్నాంలో కొన్నిచోట్ల సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వం అర్థశక్తి నిలకడగా కూడా వుంది.

ఆ తరవాతికి కొద్దిదూరంలో వేడుకున్న రాయబార వార్తాసంస్థ కార్యాలయానికి గూడా యీ కాల్పులు తగిలింది.

అధ్యక్ష భవనానికి పెద్దగానష్టం ఏమి సంభవించలేదని అయితే, ఒక పెట్రోల్ బంకూ కెంపుతో పూర్తి 11 భవనాలకు నష్టం వాటిల్లిందని మున్సిపల్ పోలీసులు వ్యక్తపరచారని అనేక ఎలక్ట్రిక్ వైరు గాయపడ్డారని సైగాన్ అధికారులు చెబుతున్నారు.

ఈ కాల్పుల ప్రారంభమైన కొద్ది సేపు షాంగ్రీ, నగర పరిసరాలలోని వేరు వేరు స్థావరాల నుంచి హెలికాప్టర్లు విమానాలు ఇటువైపుకి కాల్పులు ఎక్కుపెట్టి వర్షించి కనిపించేచోటులంతా గస్తీ తిరగడం ప్రారంభించాయి.

అమెరికా – సైగాన్‌ల తిరుగుడు

ఉత్తర వియత్నాం ప్రభుత్వాధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వియత్నాంలో వారు యీ దాడి ప్రారంభించి పుంజుకున్నదీ వారు దక్షిణ వియత్నాంలోని అనేక యుద్ధ క్షేత్రాలకూ యిరాంబో "తిప్పుతూనే" ఉన్నవని ప్రభుత్వ సైగాన్‌లోని అమెరికా వైపున వర్గాలవారూ కీలుబొమ్మ ప్రభుత్వ అధికారులూ ఆందోళన చెందుతున్నారు.

సైగాన్‌పై వీత్కాంగ్ ఫిరంగి దాడి

సైగాన్, మే 19

వియత్కాంగ్ సైన్యం నేడు తెల్లవారు జామున సైగాన్ రాజధాని మధ్యభాగంపై పెద్దమొత్తం ఫిరంగి కాల్పులు జరిపింది.

ఈ కాల్పులకు నగరం దద్దరిల్లిపోయింది. పదిరోజుల పండగ అయినందున ఎక్కువ పెద్దమొత్తంలో లేవాయి. వియత్కాంగ్ కాల్పులకు గురైన లక్ష్యాలలో సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వం అర్థశక్తి నిలకడగా కూడా వుంది.

ఆ తరవాతికి కొద్దిదూరంలో వేడుకున్న రాయబార వార్తాసంస్థ కార్యాలయానికి గూడా యీ కాల్పులు తగిలింది.

అధ్యక్ష భవనానికి పెద్దగానష్టం ఏమి సంభవించలేదని అయితే, ఒక పెట్రోల్ బంకూ కెంపుతో మరూ 11 భవనాలకు నష్టం వాటిల్లిందని మున్సిపల్ పోలీసులు వ్యక్తపరచారని అనేక ఎలక్ట్రిక్ వైరు గాయపడ్డారని సైగాన్ అధికారులు చెబుతున్నారు.

ఈ కాల్పుల ప్రారంభమైన కొద్ది సేపు షాంగ్రీ, నగర పరిసరాలలోని వేరు వేరు స్థావరాల నుంచి హెలికాప్టర్లు విమానాలు ఇటువైపుకి కాల్పులు ఎక్కుపెట్టి వర్షించి కనిపించేచోటులంతా గస్తీ తిరగడం ప్రారంభించాయి.

అమెరికా – సైగాన్‌ల తిరుగుడు

ఉత్తర వియత్నాం ప్రభుత్వాధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వియత్నాంలో వారు యీ దాడి ప్రారంభించి పుంజుకున్నదీ వారు దక్షిణ వియత్నాంలోని అనేక యుద్ధ క్షేత్రాలకూ యిరాంబో "తిప్పుతూనే" ఉన్నవని ప్రభుత్వ సైగాన్‌లోని అమెరికా వైపున వర్గాలవారూ కీలుబొమ్మ ప్రభుత్వ అధికారులూ ఆందోళన చెందుతున్నారు.

పసిఫిక్ ప్రాంతంలో రోదసీ నౌకల ప్రయోగాలు

సోవియట్ యూనియన్ చే

మాస్కో మే 19

రేపు (20వ తేదీ)నుంచి తదితరాలలోపాలు పసిఫిక్‌సముద్రం మధ్య భాగాలలో అంతరిక్ష నౌకలను సంధించింది కొన్ని ప్రయోగాలు జరుగుతాయనీ, కొన్ని రోదసీ నౌకలు ఆ ప్రాంతంలో క్రింకి దిగుతాయనీ సోవియట్ వార్తాసంస్థ టాస్ నిన్న ప్రకటించింది.

మానవులతో సహా ఉండరుండరానికి రోదసీనౌకలను ప్రయోగించేందుకు సోవియట్ శాస్త్రవేత్తలు తలపెట్టిన ప్రయోగాల్లో ఇది ఒక భాగం అయినందువల్ల నిన్న పత్రికలలో శాస్త్రవేత్తలు పూర్తిస్థాయిలో పాల్గొంటున్నారు.

పారిస్ శాంతి చర్చలు

ఫ్రాన్స్, రుమేనియా అధ్యక్షుల ఆశాభావం

బుఖారెస్ట్, మే 18

పారిస్‌లో ఉత్తర వియత్నాం, అమెరికా ప్రతినిధుల మధ్య జరుగుతున్న చర్చలు ప్రధానంగా ఉత్తర వియత్నాంపై బాంబు దాడులను నిలుపుదల చేసే విషయానికి దారి తీయాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ ఫ్రెంచి అధ్యక్షుడు డి గాల్, రుమేనియా అధ్యక్షుడు నికోలై చౌసెస్కో నేడిక్కడ ఒక సంయుక్త ప్రకటనను జారీచేశారు.

1954 జెనీవా ఒప్పందాల ప్రాతిపదికపై శాంతి పునఃప్రతిష్ఠితమవడానికి, వియత్నాం ప్రజల స్వయంనిర్ణయాన్ని గౌరవించడానికి సమస్యలు ఈ చర్చల దారి తీయాలనే ఆశాభావాన్ని వారు తమ ప్రకటనలో వెలిబుచ్చారు.

రుమేనియాలో డి గాల్ పర్యటన సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది.

యుద్ధాన్ని అంతం చేసి శాంతిని నెలకొల్పడానికి సూత్రాన్ని తీసుకునే ప్రక్రియ మేనే తమ అభిప్రాయం అని ఆ ప్రకటనలో తెలిపారు.

అణ్వస్త్ర రహిత శాంతి ప్రయోజనాలకు విరోధించేందుకోసం అనేక సాంకేతిక రంగాలలో సహకరించుకోవడానికి ఫ్రాన్సు రుమేనియా అంగీకరించాయి.

ఉత్తర అట్లాంటిక్ ప్రతిపాదిక పై సంతకాలు చేశాయి

80 శాతం న్యూస్ ప్రింట్ విదేశాలనుండి దిగుమతి

న్యూఢిల్లీ, మే 19

భారతదేశంలోని న్యూస్‌ప్రింట్ అవసరాలకు అధికాధికంగా విదేశాలపై ఆధారపడవలసివస్తున్నది. దేశంలో వినియోగింపబడుతున్న న్యూస్‌ప్రింట్‌లో 80 శాతం దిగుమతి చేసుకోబడుతున్నది.

న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిని పెంచేందుకు అనేక తరుణాలు తీసుకున్నది. పారిశ్రామిక ఉత్పాదనల శాఖ ఆధ్వర్యంలో నిపుణులతో ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించింది. న్యూస్‌ప్రింట్‌పై ఎగుమతి పన్ను రద్దు చేయబడింది.

మధ్యప్రదేశ్‌లోని సీపా న్యూస్‌ప్రింట్ మిల్లు వార్షిక ఉత్పాదకత 30 వేల నుండి 75 వేల టన్నులకు పెరగగలదని అంచనా జరుగుతున్నది.

హిమాచల్ ప్రదేశ్‌లో ప్రైవేటురంగంలోను న్యూస్‌ప్రింట్ మిల్లు నెలకొల్పాలన్న ప్రతిపాదన కూడా వుంది.

హెచ్. యం. టి. మేనేజింగ్ డైరెక్టర్ విదేశ పర్యటన

హైదరాబాద్, మే 19

6 దేశాలలోని పర్యటనకై శ్రీ కె. లక్ష్మీనారాయణ లండన్ వెళ్ళబయలుదేరారు. హిందుస్థాన్ యంత్రపరికరాల కర్మాగార మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యస్. యం. పాండ్రీ ఈనెల 22వ తేదీన ఇక్కడ నుండి ఢిల్లీ వెళ్ళారు.

తరువాత ఆయన పశ్చిమజర్మనీ వెళతారు. మరణా యంత్రాల తయారీకి ప్రసిద్ధమైన యం. టి. యం. టి. ఒప్పందం జరుపుకున్న ఆల్జీర్స్ ప్రాంతానికి దక్షిణాన ఇక్కడ ఆయన సందర్శిస్తారు.

ఆయన అమెరికాలో పుణ్యగా వెస్ట్రన్ ఆర్మర్ ప్రెస్ కంపెనీతో హెచ్. యం. టి. జరుపుకున్న ఒప్పందానికి సంబంధించిన ఏర్పాట్లను తుదిమెరుగులు దిద్దుతారు.

హైదరాబాద్‌లో నెలకొల్పబడిన ఒక కర్మాగారంలో ప్రెస్ బ్రేక్ తయారీకి ఈ అమెరికా సంస్థతో హెచ్. యం. టి. ఒప్పందం జరుపుకున్న విషయం పాఠకులకు విదితమే. సాంకేతిక సహకారంతో పాటు ఈ పరిశ్రమలో అమెరికా ప్రెస్ కంపెనీ పెట్టుబడులూ పెడుతున్నది.

హెచ్. యం. టి. ఉత్పత్తులు ఎగుమతి మార్కెటింగుకోసంకూడా ప్రముఖ యంత్ర పరికరాల తీర్పరులు కూడా అయిన కలిగి వుంటారు.

అరబ్ దేశాల శాంతికి కృషి చేయాలి

ట్యునీషియా అధ్యక్షుని ప్రకటన

టెహరాన్, మే 19

పశ్చిమాసియాలో శాంతిని సాధించాలంటే సమస్త అరబ్ రాజ్యాలు ఒక అంగీకారానికి రావాలని ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గిబా ప్రకటించారు.

ఇరాన్‌లో పర్యటిస్తూ విలేకరులతో శాంతి సాధించాలంటే ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రదేశాలను ఖాళీ చేయడానికి అరబ్ రాజ్యాలు అంగీకరించాలి. అలా జరిగిన పక్షంలో ఇజ్రాయిల్ తన సరిహద్దులను సురక్షితం చేసుకోవడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలి అని ఆయన అన్నారు.

మధ్యధరా ప్రాంతంలోనికి కృష్ణా యుద్ధ నౌకలు రావడంలోనే మా పరిశీలన దెబ్బతిన్నదని ఆయన అన్నారు.

యుద్ధం రాజేయడం అరబ్ పరిపాలన వల్ల జరగాలనుకుంటుంది. అరబ్ దేశాలు ప్రజాస్వామికమైన ఒక అంగీకారానికి వస్తాయని నే నాశిస్తున్నానని ఆయన అన్నారు.

కరీంనగర్ జిల్లా 4 వ రైతు మహాసభ

హైదరాబాద్ మే 19

కరీంనగర్ జిల్లా 4 వ రైతు మహాసభ ఈ వారంలో ఇక్కడ జరిగింది. 17 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులుగా కామన్నపల్లి శ్రీ పి. హెచ్. లక్ష్మీశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ చిన్ని ఎల్లారెడ్డి ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఏ. చొక్కారావు సహాయ కార్యదర్శిగా శ్రీ బుర్ర లక్ష్మీనారాయణ ఎన్నుకోబడ్డారు.

ప్రస్తుతం రైతాంగ దుర్భర పరిస్థితుల దృష్ట్యా, భూమి శిస్తు విధానాన్ని మొత్తంగా పునఃపరిశీలించాలని మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కాగల పరిణామాలు ప్రభుత్వ ప్రతిపాదిత ఇన్పుట్ సబ్సిడీ పథకాలు పేదరైతులకు అందుబాటులో లేవని అనుకూల పరిస్థితులు కల్పించవలసిందిగా డిమాండ్ చేసింది. అనేక తాత్కాలిక ప్రభుత్వ వాణిజ్యాన్ని రద్దుచేయాలనీ, రైతులకు విద్యుచ్ఛక్తి అందుబాటులోకి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలనీ కోరింది.

వ్యవసాయ అవసరాలకు వినియోగించే విద్యుచ్ఛక్తిపై సుంకాన్ని 12 నుండి 6 పైసలకు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించింది.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సంధానమైన గ్రామాల్లో విద్యుత్ లోడ్ పెరుగుతున్నందున విద్యుత్ సరఫరాను పెంచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఆదిలాబాద్ జిల్లాలోని కరీంనగర్ జిల్లాలో విలీనమవుతున్న తెలంగాణా కరీంనగర్ జిల్లాలో ఇంకను వ్యతిరేకతను తెలిపింది.

పోడంపాడు ప్రాజెక్టుకు ఈ సంవత్సరం కేటాయించిన రు. 5 కోట్లకు మించి అదనపు నిధులు కేటాయించి ఆ ప్రాజెక్టును త్వరితగతి పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ మరో తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది.

యూరియా సరఫరా కేటాయింపు త్వరితగతిన జరగాలని మరో తీర్మానంలో డిమాండ్ చేసింది.

కృష్ణా తీర్పుపై బీహారు ఎస్. ఎస్. పి నాయకుని ప్రకటన

పాట్నా మే 16

దేశ గౌరవం, ప్రజల సామరస్యం దృష్ట్యా కృష్ణా తీర్పుపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని బీహార్ సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

నేడిక్కడ ఒక పత్రికాగోష్ఠి జరుపుతున్న సందర్భంగా ప్రకటించారు.

మే 13వ తేదీన పట్నాలో జరిగిన సమావేశంపై లాఠీచార్జీ జరిపిన పోలీసు అధికారి అదే రోజున పట్నాలో లాఠీచార్జీ జరిపిన పోలీసు అధికారి ఒకే వ్యక్తి అని ఆయన అన్నారు.

నల్లమందు, తమాకులు స్వాధీనం

డామన్ ప్రాంతంలో

అహ్మదాబాద్ మే 17

డామన్, దాని పరిసర ప్రాంతాలలో జరిపిన కస్టమ్స్ అధికారులు రూ.లక్షల విలువైన నల్లమందు, తమాకులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడి జరిపి నల్లమందు రివాల్వర్ తూటాలు, ఎయిర్ గన్‌లు, పెద్దమొత్తంలో భారత కరెన్సీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు.

మధ్యవాడ ప్రాంతంలో ఇవి నక్కలు ఉలలోనూ దేవదారు దుంపలలోనూ, గుడిపెంలోనూ దాచి వుంచినట్లు తూర్పు సామ్రాజ్యం ఇక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

సోవియట్ యుద్ధ నౌకలు కరాచీ సందర్శన

జూన్ మొదటివారంలో

మాస్కో, మే 18

జూన్ మొదటివారంలో సోవియట్ యుద్ధ నౌకలు ఒక్కటి పాకిస్తాన్‌కు చెందిన కరాచీ రేవును సుహృద్భావ సూచకంగా సందర్శించనున్నట్లు నేడిక్కడ అధికార వర్గాలు ప్రకటించాయి.

ఈ యుద్ధ నౌక ఇక్కడ ఇండోనేషియా, సింగపూర్ మీదుగా ఇటలీ పర్యటనకు వస్తుంది. అక్కడ నుండి కరాచీ రేవుకు వస్తుంది.

ఢిల్లీలో గృహనిర్మాణ సమావేశ నిర్వహణ

న్యూయార్క్, మే 17

న్యూయార్క్‌లోని ఇండ్లు, భవనాలు, నిర్మాణానికి పాలింగుకు సంబంధించిన సమాచారాన్ని నిర్వహించేందుకు ఒక సంస్థను స్థాపించాలని బ్రాన్క్స్ అర్బన్ సొసైటీ కమిటీ విధానాన్ని ప్రకటించింది.

అనేక సంస్థల స్థానంలో కార్యాలయ తత్వాలను తీసుకోవడానికి ఈ కమిటీ సమర్థనీయమైనదిగా పేర్కొంటుంది.

కేంద్రంపై కేరళ ముస్లింలీగ్ విమర్శ

కాలికట్ మే 18

కేరళ ఐక్యసంఘటనను తిరస్కరించి కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కేరళ రాష్ట్ర ముస్లిం లీగ్ కార్యవర్గం నేడిక్కడ ఆమోదించిన ఒక తీర్మానంలో విమర్శించింది.

రాష్ట్రంలో కృతి ఆహార కొరతను, నంబ్‌ను తగ్గించి రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు కల్పించడానికి ఇంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆ తీర్మానంలో తెలిపారు.

ఏదో ఒక సందర్భంలో ఐక్య సంఘటన లోని పార్టీలలో వీరికంటి వ్యక్తిగతంగా కూడా కాంగ్రెసుపార్టీ ప్రయత్నిస్తున్నదని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెసుపార్టీ అనుసరిస్తున్న తీరును గమనించాలని ఐక్య సంఘటనను రాష్ట్ర సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ ఆ తీర్మానం పిలుపునిచ్చింది.

ఇంతకు తగ్గాలంటాలకు వ్యక్తి చెప్పి సంఘటనను పటిష్టం చేయాలని ఐక్యసంఘ అనలేని పార్టీలను కోరింది.

మత సంస్థల కార్యకలాపాలపై విధించాలని ప్రజల ఐక్యతను కాపాడడానికి తక్కువ తీసుకోవాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను మరొక తీర్మానంలో కోరారు.

రాజ్‌నారాయణ్‌ను పార్టీనుండి తొలగించాలి

యస్. పి. కార్యకర్తల డిమాండ్

మీరట్ మే 18

